# భవిత

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఎ (తెలుగు), ఎం.ఎ (సంస్కృతం) ఎం.ఎ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com



# లగ్న ఫలితాలు

మనం పుట్టిన సమయంలో ఉన్న నక్షత్రం, గ్రహ స్థితిని బట్టి మనం ఏ లగ్నంలో పుట్టామో తెలుస్తుంది. పన్నెండు రాశుల వలెనే పన్నెండు లగ్నాలు ఉన్నాయి. ప్రతి లగ్నానికీ ప్రత్యేక లక్షణాలు ఉంటాయి. ఒక వ్యక్తి పుట్టిన లగ్నాన్ని బట్టి వారి లక్షణాలను చాలా వరకూ చెప్పవచ్చు. ఈ వారం లగ్న లక్షణాలు ఏమిటో వివరంగా తెలుసుకుందాం.



**1. మేషం:** మేషలగ్నంలో పుట్టిన వారికి విశేషమైన అభిమానం ఉంటుంది. గుణవంతుడు, కోపయుతుడు, మిత్ర విరోధి, ఇరులకు సఖుడు, పరాక్రమ లబ్ద విశేష కీర్తి కలవాడు, మిక్కిలి రోషం కలవాడు అవుతాడు. ఈ జాతకునకు శని, బుధ, శుక్రులు పాపులు, రవి, గురులు శుభులు. శని, గురు సంబంధం కలిసిన గురుడు శుభుడు కానేరడు. అట్లే శని కూడా శుభుడు కాదు. శని మారక గ్రహం.

**2. వృషభం:** వృషభ లగ్నంలో పుట్టిన వారు గుణవంతులు, ధనవంతులు, గురు భక్తి కలవారు, సమర ప్రియులు, ధైర్యశాలులు, శౌర్యవంతులు, ప్రియ భాషణం కలవారు, శాంత గుణం ప్రధానంగా కలవారు అవుతారు. ఈ జాతకునకు గురు, శుక్ర, చంద్రులు పాపులు అవుతారు. రవి, శనులు శుభులు. శని రాజయోగకారకుడు. గురునకు మారక లక్షణాలున్నాయి.




**3. మిథునము:** మిథున లగ్నంలో పుట్టిన వారు భోగశీలురు, వాచాలులు, సుగుణయుక్తులైన పుత్రులు కలవారు, ధనవంతులు, రాజాశ్రయం పొందువారు అవుతారు. ఈ జాతకునకు కుజ, గురువులు పాపులు. శు క్రు డు శుభుడు. శని, గురులు చేరినచో ఫలితమునివ్వరు.



**4. కర్కాటకము:** కర్కాటక లగ్నంలో పుట్టినవారు మృష్టాన్న భోజన ప్రియులు, సజ్జన సహవాసం చేయువారు, వినయ వంతులు, జలక్రీడాసక్తుడు. సారగ్రాహి, ఉదారుడు అవుతారు. ఈ జాతకునకు శుక్ర, శని, బుధ, కు, గురులు పాపులు. కుజుడు రాజయోగకారకుడు, గురు, కుజులు రాజయోగాన్ని ఇస్తారు. శుక్రుడు మారకాన్ని కలిగిస్తాడు.




**5. సింహం:** ఈ లగ్నం లో పుట్టిన వ్యక్తి కృశమైన కడుపు కలవాడు, మంచి పరాక్రమశీలి, భోగవంతులు, స్వల్ప సంతానం కలవారు, మిత భోజనం, అభిమానవంతులు అవుతారు. ఈ జాతకునికి శని, బుధ, శుక్రులు పాపులు. అంగారకుడు రాజయోగాన్నిస్తాడు. గురు, శుక్రులు కూడిన ఫలితమివ్వరు. కుజ, గురులు కూడిన శుభయోగమిస్తారు. ఈ జాతకునకు బుధుడు మారకమునిచ్చును.



**6. కన్య:** ఈ లగ్నంలో పుట్టినవారు మన్మథ విలాస పరులు, కామకేళీతరంగదండును, సుగుణజ్ఞాన సత్వకౌశల్యాది గుణయుక్తులు, ప్రసన్నత కలవారు, ధనశాలి, క్షీరసాగర కన్య నిరంతరానుగ్రహం పొందినవాడు (లక్ష్మీ ప్రసన్నుడు), మహదైశ్వర్యం పొందినవాడగును. ఈ జాతకునకు గురు, రవి, కుజులు పాపులు, శని, బుధులు శుభులు. శని రాజయోగమునిస్తాడు. చంద్ర, బుధులు కూడా యోగాన్నిస్తారు. గురుడు మారకమునకు కారకుడు.



**7. తుల:** తులా లగ్నంలో పుట్టిన వారు విశేష గుణములు కలవారు, ధనోపలబ్దమగు వ్యాపారంలో అతి నైపుణి కలవారు, లక్ష్మీ ప్రసన్నులు, స్వకుల శ్రేష్ఠులు అవుతారు. ఈ జాతకునకు గురు, రవి, కుజులు పాపులు. శని, బుధులు శుభులు. శని రాజయోగాన్నిస్తాడు. చంద్ర బుధులు కూడా రాజయోగాన్నిస్తారు. గురుడు మారకాన్నిస్తాడు.



**8. వృశ్చికము:** ఈ లగ్నం లో పుట్టినవారు పరాక్రమశాలులు, ఆలోచనాపరులు, విచారణ చేసి సారం గ్రహించువారు, పరిపూర్ణ విద్యా నైపుణ్యం కలవారు, పాపకార్యసక్తులు అవుతారు. ఈ జాతకునకు బుధ, శుక్ర, శనిలు పాపులు. గురుడు శుభుడు. రవి, చంద్రులు శుభయోగాన్నిస్తారు. బుధుడు ఈ జాతకానికి మారకగ్రహం.



**9. ధనస్సు:** ధనుర్లగ్నంలో పుట్టిన వారు బుద్ధిశాలులు, రాజసేవావిభులు, సత్య సంకల్పి సిద్ధులు, మిక్కిలి మనోహర రూపం కలవారు, సుగుణశాలి, శాస్త్రవేత్త, అస్త్రవిద్యా నిపుణులు అవుతారు. ఈ జాతకులకు రవి, కుజులు శుభులు, శుక్రుడు పాపి, రవి, బుధులు రాజయోగకారకులు, శుక్రుడు మారకం చేయును.




**10: మకరం:** ఈ లగ్నంలో పుట్టిన వారు కఠిన దేహంకల వారు. అతి మూర్ఖులు, బహు సంతతి పొందుతారు. మంచి చతురులు, అతి లుబ్ధత్వం కల వారు అవుతారు. ఈ జాతకులకు కుజ-గురు-చంద్రులు పాపులు. శుక్ర, బుధులు శుభులు. శుక్రుడు రాజయోగకారకుడు. శుక్రుడు, శని, బుధులతో కూడిన విశేష ఫలాన్ని ఇస్తాడు. రవి మారకుడు కాదు. కుజుడు మారక గ్రహం.



11. కుంభం: ఈ లగ్నంలో పుట్టిన వారు చంచల మనస్కులూ, అతి కాములూ, ప్రకాశవంతమైన దేహం కలవారు, మంచివారితో స్నేహం చేయువారు, ధాన్యాదులు కలవారు, డాంబికులు అవుతారు. ఈ జాతకునకు కుజ- గురు- చంద్రులు పాపులు. శుక్రుడు శుభుడు. కుజుడు రాజయోగకారకుడు, మారకుడును కూడా అవుతాడు.



12. మీనం: ఈ లగ్నంలో పుట్టిన వారు సమర్థులు, మితాహారులు, స్వల్ప కాముకులు, స్వర్ణ రత్నాదులందు అభిలాష కలవారు, మిక్కిలి వంచనాపరులు, అనేక విషయాలను గ్రహించు గ్రహణ శక్తియుక్తులు కలవారు అవుతారు. ఈ జాతకునకు రవి, శుక్రులు పాపులు. కుజ-చంద్రులు శుభులు. కుజ, గురులు రాజయోగాన్నిస్తారు. శని మారకగ్రహం.



ఈ లగ్న ఫలితాలు, గ్రహములు శుభములైన శుభ ఫలితాన్ని, పాపులు పాప ఫలితాన్ని ఇస్తారు.